TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 సంచిక : 43 మంగళవారం 07-10-2025 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజీలు: 5 వెల : 5 రూ/.

## తెలుగు వారికి ఎన్ఎస్ఎస్ అవార్డులు

### ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, అక్టోబరు 6 :** తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఎన్ఎసఎస అవార్డులను అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో 2022–23కు గానూ.. మై భారత్–నేషనల్ సర్వీస్ స్కీం(ఎన్ఎసఎస) అవార్డులను రాష్ట్రపతి ప్రదానం చేశారు. ఎన్ఎసఎస యూనిట్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వలంటీర్లు సమాజ సేవలో చేసిన అత్యుత్తమ సహకారాన్ని గుర్తించి వారికి కేంద్ర యువజన వ్యవహారాల శాఖ ఏటా ఎన్ఎసఎస అవార్డులను ప్రదానం చేస్తుంది. వలంటీర్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో గల విక్రమసింహపురి విశ్వవిద్యాలయానికి చెందిన ముమ్ముల పృథ్వీరాజ్, నెల్లూరు చింతారెడ్డిపాలెంలోని నారాయణ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు చెందిన డి. రెడ్డి జిష్ణు, తెలంగాణలోని సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన వంగపల్లి మణి సాయివర్మకు రాష్ట్రపతి ఎన్ఎసఎస అవార్డులను ప్రదానం చేశారు.

## ఖర్గేను పరామర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బీసీ రిజర్వేషన్లపైనా చర్చ



**హైదరాబాద్, అక్టోబరు 6:** సీఎం రేవంత్‌రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. ఇటీవల అస్వస్థతకు గురైన ఖర్గేకు వైద్యులు సర్జరీ ద్వారా పేస్ మేకర్‌ను అమర్చారు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం బెంగళూరు వెళ్లిన సీఎం.. ఖర్గేను పరామర్శించారు. అయితే ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలూ చర్చకు వచ్చినట్లు సమాచారం. ఇటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కూడా బెంగళూరు వెళ్లి ఖర్గేను పరామర్శించారు. బీసీ రిజర్వేషన్‌పై వేసిన పిటిషన్ మీద సుప్రీంకోర్టు విచారణ అనంతరం.. ఢిల్లీ నుంచి వారు నేరుగా బెంగళూరు వెళ్లి ఖర్గేను కలిశారు.

# ఫార్మా హబ్‌గా..

# హైదరాబాద్

## తెలంగాణలో భారీ కార్యకలాపాలకు ఎలి లిల్లీ సంస్థ కీలక ప్రకటన

### సుమారు రూ. 9000 కోట్లు భారీ మొత్తాన్ని వెచ్చించనుంది

### పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు మద్దతు ఇస్తాం

### ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 06**
ఫార్మా రంగంలో దిగ్గజ సంస్థ ఎలి లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ కార్యకలాపాల విస్తరణ కోసం 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో సమావేశమైన ఎలీ లిల్లీ ప్రతినిధి బృందం ఆ మేరకు అంగీకారం తెలియజేసింది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలీ లిల్లీ అండ్ కో ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, సంస్థ ఇండియా ప్రెసిడెంట్ విన్స్‌లో టూకర్‌తో పాటు ఇతర ప్రతినిధులు ముఖ్యమంత్రి తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాలను విస్తరించడానికి హైదరాబాద్ కేంద్రంగా కాంట్రాక్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ నిర్వహించనున్నట్టు ప్రకటించింది.





అందుకోసం ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 9000 కోట్లు) భారీ మొత్తాన్ని వెచ్చించనుంది. ముఖ్యమంత్రితో చర్చల అనంతరం ఎలీ లిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ ఎత్తున కార్యకలాపాలకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను విస్తరిస్తున్నట్టు తెలియజేసింది. కాంట్రాక్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ ద్వారా సంస్థ కార్యకలాపాలను హైదరాబాద్ నుంచి విస్తరించాలన్న నిర్ణయంపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సంస్థను అభినందించారు. తెలంగాణపై విశ్వాసం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను ధన్యవాదాలు తెలిపారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మా హబ్‌గా ప్రఖ్యాతి గడిరచిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరాగాంధీ ఐడీపీఎల్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంతో ఫార్మా రంగం విస్తరించిందని గుర్తుచేశారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో దేశంలో 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని చెప్పారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు. ఎలి లిల్లీ హైదరాబాద్ నుంచి వాణిజ్య కార్యకలాపాల్లో భాగంగా కాంట్రాక్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ ద్వారా రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీళ్ళెనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలకు అవకాశం ఏర్పడుతుంది. అమెరికాకు చెందిన ఎలి లిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. ప్రధానంగా డయాబెటిస్, ఒబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాలు కొనసాగిస్తోంది. హైదరాబాద్‌లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలో గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో ఎలి లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్‌తో తెలంగాణలో ప్రతిభావంతులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి పాల్గొన్నారు




## బిహార్ దంగల్ షురూ

### అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

### రెండు దశల్లో ఎన్నికలు.. నవంబరు 6, 11 తేదీల్లో పోలింగ్

### 14న ఓట్ల లెక్కింపు, ఫలితాలు.. సీట్లు 243.. మొత్తం ఓటర్లు 7.43 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 6 :**
దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. బిహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ చెప్పారు. నవంబరు 6, 11 తేదీల్లో పోలింగ్ జరుగుతుందని, 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్, వివేక్ జోషిలతో కలసి ఆయన ఈ వివరాలను వెల్లడించారు. అన్ని ఎన్నికల కన్నా ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవని అభివర్ణించారు. అక్టోబరు నెలాఖరులో జరిగే ఛత్ పూజ ఉత్సవాల తర్వాత ఎన్నికలు జరపాలని రాజకీయ పార్టీలు కోరడంతో అందుకు అనుగుణంగా తేదీలను నిర్ణయించామని తెలిపారు. దాదాపు 8.5 లక్షల మంది అధికారులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తారని వివరించారు. బిహార్‌లో సోమవారం నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్టు ప్రకటించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై వివాదం నేపథ్యంలో.. కౌంటింగ్‌లో చివరి రెండు రౌండ్లు మిగిలేసరికల్లా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కచ్చితంగా పూర్తి చేయనున్నట్టు వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను శుద్ధీకరణగా జ్ఞానేశ్‌కుమార్ అభివర్ణించారు. దానితో 69 లక్షల ఓట్లను తొలగించినట్టు చెప్పారు. కాగా, బిహార్‌లో రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి విడతలో 121 స్థానాల ఎన్నికలకు అక్టోబర్ 10న నోటిఫికేషన్ విడుదలవు తుంది. 20వ తేదీ నాటికి నామినేషన్ల ప్రక్రియ పూర్తయి అభ్యర్థులు ఖరారవు తారు. నవంబర్ 6న పోలింగ్ జరుగు తుంది. రెండో విడతలో 122 స్థానాలకు అక్టోబర్ 13న నోటిఫికేషన్ ఇస్తారు. 23వ తేదీ నాటికి అభ్యర్థులు ఖరారవుతారు. నవంబర్ 11న పోలింగ్ జరుగుతుంది. మొత్తం అన్ని స్థానాలకు 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలు విడుదల చేస్తారు.

## హైకోర్టులోనే తేల్చుకోండి!

### బీసీలకు 42% రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా?

### జీవో 9ను సవాలు చేస్తూ వేసిన పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. విచారణ పరిధి మేరకు హైకోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. బీసీ రిజర్వేషన్లను 25 నుంచి 42 శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబరులో జీవో 9 తీసుకొచ్చింది. ఆ జీవో రాజ్యాంగ విరుద్ధమని ఆరోపిస్తూ వంగా గోపాల్‌రెడ్డి ఈ నెల 4న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. "బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 9ని తీసుకొచ్చింది.

# మల్లోజుల లొంగుబాట!

### మావోయిస్టు పార్టీని వీడేందుకు సిద్ధమైన పొలిట్ బ్యూరో సభ్యుడు?

### పోలీసులతో ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లు అనుమానిస్తున్న పార్టీ


### తాజాగా మల్లోజుల మరో లేఖ విడుదల

### పార్టీ తప్పిదమే పోరాటాన్ని దెబ్బతీసింది

### ప్రాణత్యాగాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలి

### పార్టీ నష్టపోవడంలో నేనూ కారకుడినే

### అందుకే తప్పుకొంటున్నా: మల్లోజుల



**హైదరాబాద్/చర్ల, అక్టోబరు 6:** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ అలియాస్ సోను.. పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన మల్లోజుల.. ఇటీవలి కాలంలో పార్టీ విధానాలను తప్పుబడుతుండడమే అందుకు నిదర్శనమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొద్దిరోజుల క్రితం మావోయిస్టు అభయ్ పేరుతో.. సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తున్నట్లు లేఖ విడుదల కావడం తెలిసిందే. తాజాగా మల్లోజుల వేణుగోపాల్ పేరుతో మరో లేఖ విడుదలైంది. పార్టీ తప్పిదమే సాయుధ పోరాటాన్ని దెబ్బతీసిందని పేర్కొంటూ 26 పేజీల లేఖను ఆయన విడుదల చేశారు. అభయ్ పేరుతో గతంలో విడుదలైన లేఖపై మావోయిస్టు పార్టీ అప్పుడే స్పందించింది. అభయ్ ప్రకటన ఆయన వ్యక్తిగతమని, దాంతో పార్టీకి సంబంధం లేదని పేర్కొంది. అదే సమయంలో ఇద్దరు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు పోలీసుల ఎదురు కాల్పుల్లో మరణించారు. ఈ నేపథ్యంలో అభయ్ లొంగిపోయేందుకు పోలీసులతో ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లు మావోయిస్టు పార్టీ అనుమానిస్తోంది. మరోవైపు కీలక నేతలను బయటకు రప్పించేందుకు పోలీసులు ఆడుతున్న నాటకంలో భాగమనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. అయితే మల్లోజుల గానీ, మావోయిస్టు పార్టీ ఇతర కీలక నేతలు గానీ ఎవరూ తమ అదుపులో లేరని తెలంగాణ పోలీసులు అంటున్నారు. అందుకు సంబంధించి సమాచారం లేదని చెబుతున్నారు. ఈ ఏడాది మార్చి చివరి నాటికి మావోయిస్టు పార్టీని తుదముట్టిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అందుకు తగ్గట్లుగానే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో బలగాలు మోహరించి గాలింపు కొనసాగిస్తున్నాయి. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పుల్లో పార్టీ క్యాడర్ ప్రాణాలు కోల్పోతున్నారు. కీలక నేతలు నేలకొరుగుతున్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితుల్ని అంచనా వేస్తున్న పార్టీ క్యాడర్, కీలక నేతలు లొంగుబాటు బాట పట్టారు.

# సీజేఐపై బూటు

# విసరబోయిన లాయర్!

### సుప్రీం కోర్టు హాల్లో దిగ్భ్రాంతికర ఘటన.. మధ్యలోనే అడ్డుకున్న భద్రతా సిబ్బంది

### సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదంటూ నిందితుడు రాకేశ్ కిశోర్ నినాదాలు

### విష్ణుమూర్తి విగ్రహం కేసులో జస్టిస్ గవాయ్ చేసిన వ్యాఖ్యలపై నిరసన.. లాయర్‌ను అదుపులోకి తీసుకొన్న పోలీసులు

### దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన ఖర్గే, సోనియా, రేవంత్, పవార్, పినరయి.. గవాయ్‌కు ఫోన్‌లో మోదీ పరామర్శ





**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కోర్టు హాలులో సోమవారం దిగ్భ్రాంతికర సంఘటన జరిగింది. 71 సంవత్సరాల వృద్ధ న్యాయవాది ఒకరు జస్టిస్ గవాయ్ బెంచ్ మీదకు బూటు విసరబోయారు. అయితే, పక్కనే ఉన్న భద్రతా సిబ్బంది విజయవంతంగా బూటు బెంచ్ వరకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సంఘటన జరిగినప్పుడు జస్టిస్ గవాయ్ చలించలేదు. "మీరు పట్టించుకోమాకండి. మేం పట్టించుకోం. ఇలాంటి సంఘటనలు నన్ను ప్రభావితం చేయలేవు. మీ పని కానివ్వండి" అని న్యాయవాదులను ఉద్దేశించి అన్నారు. ఉదయం 11.35కు జస్టిస్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాదులు అత్యవసర కేసులను ప్రస్తావిస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. ఢిల్లీలోని మయూర్ విహార్‌కు చెందిన న్యాయవాది రాకేశ్ కిశోర్ సుప్రీంకోర్టు బార్‌లో సభ్యుడు. ప్రధాన న్యాయమూర్తి విచారణ జరుపుతున్న ఒకటో నంబరు కోర్టు హాలులో న్యాయవాద దుస్తుల్లో వచ్చారు. నేరుగా ఎడమ వైపు నుంచి ప్రధాన న్యాయమూర్తి వేదిక దగ్గరకు వచ్చారు. కిందకు వంగి తన బూటు తీశారు. దాంతోపాటు కొన్ని కాగితాలను రోల్ లాగా చుట్టి గవాయ్ బెంచ్ దిశగా విసిరేశారు. ఆ సమయంలో ఇద్దరు జడ్జిలు కుడివైపు తిరిగి న్యాయవాదులతో మాట్లాడుతున్నారు. అతను బూటు విసురుతుండగానే భద్రతా సిబ్బంది స్పందించి, అడ్డుకున్నారు. వెంటనే అతన్ని బయటకు తీసుకెళ్లారు. "సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు" అంటూ వృద్ధ న్యాయవాది నినాదాలు చేశారు. బూటుతో పాటు రోల్ చేసిన కాగితాలు కూడా విసరడంతో ఏం విసిరాడో కూడా అక్కడున్న వాళ్లకు కాసేపటి వరకు అర్థం కాలేదు. పోలీసులు సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సహకారంతో వివరాలు సేకరిస్తున్నారు. న్యాయవాది చర్య వెనుక అసలు ఉద్దేశం ఏమిటో తెలుసుకోవాల్సి ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, సదరు న్యాయవాదిపై ఎలాంటి కేసు పెట్టడానికి సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్ అంగీకరించక పోవడంతో 3గంటల విచారణ తర్వాత పోలీసులు అతన్ని వదిలేశారు. ఆయన బూటును, ఆయన దగ్గర స్వాధీనం చేసుకున్న పత్రాలను కూడా తిరిగి ఇచ్చేశారు. రాకేశ్ కిశోర్ తెల్ల కాగితం మీద "ప్రతీ సనాతన వాదికి నా సందేశం. సనాతన ధర్మానికి అవమానం జరిగితే హిందుస్థాన్ సహించదు" అని రాసుకున్నారు.

**జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలపై కోపంతోనే..**

మధ్యప్రదేశ్‌లోని ఖుజరహోలోని జవారీ ఆలయంలో మొఘలుల కాలంలో ధ్వంసం చేసిన విష్ణుమూర్తి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలన్న పిటిషన్‌పై ఇటీవల జస్టిస్ గవాయ్ చేసిన వ్యాఖ్యల మీద సదరు న్యాయవాది ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. అది వారసత్వ కట్టడం కావడంతో దానికి మార్పులు చేయడానికి అవకాశం లేదు. ఆ కేసు విచారణ సమయంలో పిటిషనర్ తరఫు న్యాయవాది పదేపదే పట్టుబట్టడంతో మీరు పరమ భక్తులంటున్నారు కదా, మీరే విష్ణుమూర్తిని వేడుకోండి అని ఆగ్రహంతో జస్టిస్ గవాయ్ స్పందించారు. అది ప్రజాహిత వ్యాజ్యం కాదు పబ్లిసిటీ ఇంట్రెస్ట్ లిటిగేషన్ అన్నారు. మర్నాడు సీజేఐ తన వ్యాఖ్యల మీద వివరణ ఇచ్చుకున్నారు. తన వ్యాఖ్యలను సోషల్ మీడియా వక్రీకరించిందని, తాను అన్ని మతాలను గౌరవిస్తానని చెప్పారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ సంఘటనపై మాట్లాడుతూ, "ప్రధాన న్యాయమూర్తి తనపై దాడి యత్నం మీద మానవత్వంతో స్పందించారు. దీన్ని న్యాయవ్యవస్థ బలహీనతగా భావించరాదు" అన్నారు. ఒక వ్యక్తి తుచ్ఛమైన ప్రచారం కోసం ఇలాంటి చర్యకు పాల్పడ్డారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సీజేఐకి జెడ్ ప్లస్ భద్రత ఉంది. ప్రధాన న్యాయమూర్తి మీద చెప్పు విసరబోయిన న్యాయవాదిని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యత్వం నుంచి తాత్కాలికంగా తొలగించింది. తదుపరి నిర్ణయం తీసుకొనే వరకు ఆయన దేశంలో ఏ కోర్టులోనూ వాదనలు వినిపించే అవకాశం లేదు. గవాయ్‌పై దాడి యత్నాన్ని సుప్రీంకోర్టు అడ్వకేట్ ఆన్ రికార్డ్స్ సంఘం ఖండించింది. ఆయనపై సుప్రీంకోర్టు సుమోటో చర్యలు తీసుకోవాలని కోరింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

**- నవంబర్ 11 వ తేదీన ఉప ఎన్నికలు**

**- 14వ తేదీన కౌంటింగ్, ఫలితాలు విడుదల - కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదు**



**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 06**

తెలంగాణ రాష్ట్రంలో ఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. వచ్చే నెల 11న జూబ్లిహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరగనుంది. వచ్చే నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నెల 13న జూబ్లిహిల్స్ ఉపఎన్నికకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసి అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 21 నామినేషన్ల దాఖలుకు ఆఖరు తేదీ. ఈ నెల 22న నామినేషన్లను అధికారులు పరిశీలిస్తారు. 24 వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. వచ్చే నెల 11న పోలింగ్ జరగనుండగా 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉప ఎన్నికను స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఉప ఎన్నికలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు, వీవీ ప్యాట్ యంత్రాలను వినియోగించనున్నామని, అవసరమైన యంత్రాలు ఇప్పటికే పరీక్షించి సిద్ధం చేశామని, పోలింగ్ సాఫీగా జరిగేందుకు అన్ని సాంకేతిక, భద్రతా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డుతో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, ప్యాన్ కార్డు, పెన్షన్ పత్రం వంటి గుర్తింపు పత్రాలతో ఓటు వేయవచ్చని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చిందని అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తమకు ఉన్న క్రిమినల్ నేపథ్య వివరాలను పత్రికలు, టీవీ, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రకటించడం తప్పనిసరి అని కమిషన్ స్పష్టం చేసింది. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వెంటనే పోస్టర్లు, బ్యానర్లను తొలగిస్తామని, కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదవుతాయని స్పష్టం చేశారు. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరుగుతుందని, నవంబర్ 14న కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు ఉంటుందని అన్నారు. కొత్తగా ఓట్ల నమోదుకు ఇంకా 10 రోజుల సమయం ఉందని వివరించారు.

# భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చాలి

**- ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలి - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 06**


సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణపై అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ మేరకు రెవెన్యూ భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలని సూచించారు. గత 30-40 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖ తరఫున వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన భూముల వివరాలు, వినియోగం, ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. రాష్ట్ర విభజన తర్వాత పలు ప్రాజెక్టుల్లో మార్పులు, రద్దులు జరిగిన నేపథ్యంలో వాటి లెక్కలు చూపాలని ఆయన పేర్కొన్నారు. అటవీ శాఖకు రెవెన్యూ శాఖ ఇచ్చిన భూమి, అలాగే అటవీ శాఖ రెవెన్యూ శాఖకు ఇచ్చిన భూములపై వివరాలను రెండు శాఖలు కలిసి నివేదిక ఇవ్వాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1138 ఎకరాల అటవీ భూమి కేటాయింపును వేగవంతం చేయాలని తెలిపారు. కేశవపురం త్రాగునీటి పథకం కోసం గతంలో కేటాయించిన 1030 ఎకరాల భూమి ప్రాజెక్ట్ రద్దు చేశారని గుర్తు చేశారు. ఆ భూమిని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు బదిలీ చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి, అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పీసీసీఎఫ్, మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ తదితరులు పాల్గొన్నారు.

# చార్మినార్ వద్ద విదేశీ మహిళను వేధించిన పోకిరీలు

**పర్యాటకుల భద్రతకు భంగం కలిగించే చర్యలపై పోలీసుల దృష్టి**

**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 06**

ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా అమ్మాయిలపై వేధింపులు ఆగడం లేదు. కొంతమంది పోకిరీలు విదేశీయులను సైతం వేధిస్తూ దేశం పరువు తీస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఇటువంటి ఘటనే జరిగింది. చారిత్రాత్మక చార్మినార్ ప్రాంతంలో ఒక విదేశీ మహిళా టూరిస్ట్‌ని కొందరు యువకులు మాటలతో వేధించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమై వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. యువకుల గుంపులో ఉన్న ఒక వ్యక్తి నడుచుకుంటూ వెళ్తున్న విదేశీ మహిళా పర్యాటకురాలిని ఉద్దేశించి అసభ్యకరమైన దూషణకు పాల్పడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. వెంటనే ఆ మహిళతో ఉన్న మరో వ్యక్తి ఆ గుంపు వద్దకు వచ్చి.. సార్, మీరు చెప్పేది జాగ్రత్తగా ఉండాలి..




ఎందుకంటే ప్రజలు మీ మాట వినగలరు. జాగ్రత్తగా ఉండండి" అంటూ వారిని హెచ్చరించడం కూడా వీడియోలో రికార్డ్ అయింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారి ఒకరు మాట్లాడుతూ ఈ క్లిప్ మూడేళ్ల నాటిది అయినప్పటికీ, ఇటీవల వైరల్ అయినందున దీనిపై దృష్టి పెట్టామని తెలిపారు. తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటివరకు ఎటువంటి కేసు నమోదు కాలేదు. అయితే ఆ పోకిరీలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా పోలీసులను డిమాండ్ చేస్తున్నారు. నగరంలో పర్యాటకుల భద్రతకు భంగం కలిగించే ఇలాంటి చర్యలపై పోలీసులు సీరియస్‌గా దృష్టి సారించారు.

# తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపు ఈ-మెయిల్



తిరుపతి: నగరంలో మరోసారి బాంబు బెదిరింపు వ్యవహారం కలకలం రేపింది. తిరుపతి ఎస్వీ వ్యవసాయ వర్సిటీకి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. వర్సిటీ దగ్గర సీఎం చంద్రబాబు పర్యటన కోసం హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ దగ్గర ఐఈడీ బాంబులు పెట్టినట్టు ఈ-మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు హెలిప్యాడ్ పరిసరాల్లో బాంబు స్క్వాడ్, పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే గతంలోనూ తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. నాలుగు చోట్ల ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలు పేలనున్నాయి.. అంటూ టీటీడీ డోనార్ సెల్‌కు మెయిల్స్ వచ్చాయి. మెయిల్‌తో బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్లతో తిరుపతితోపాటు తిరుమలనూ అధికారులు జల్లెడ పట్టారు. తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు దొరకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, అప్పుడు కూడా.. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఈ బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అసలు బెదిరింపులకు ఎవరు పాల్పడుతున్నారు..? ఎందుకు పాల్పడుతున్నారు..? ఈ బెదిరింపుల వెనక రాజకీయ లేదా వ్యక్తిగత కుట్రలు ఉన్నాయా..? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# బెంగళూరులో తేల్చుకుని రండి

**అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కర్ణాటక ప్రభుత్వంతో తేల్చుకుని రావాలని కవిత సూచన**

**దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చే అల్మట్టిపై గొంతు విప్పడం లేదేమని ప్రశ్న**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 06**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు విషయమై కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చించి ఒక స్పష్టమైన నిర్ణయానికి రావాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "కర్ణాటకలో పర్యటించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లిఖార్జున ఖర్గేతో చెప్పించి అల్మట్టి ఎత్తు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి" అని ఆమె పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చే అల్మట్టి ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడటం లేదని కవిత ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయని, రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెస్ అధిష్ఠానమే పెద్ద దిక్కు అని ఆమె గుర్తు చేశారు. మల్లిఖార్జున ఖర్గేను పరామర్శించి రాజకీయాలు మాట్లాడేందుకు కర్ణాటకలో పర్యటిస్తున్న రేవంత్ రెడ్డికి ఆమె ఒక విజ్ఞప్తి చేశారు. సొంత జిల్లాతో సహా దక్షిణ తెలంగాణకు సాగునీరు అందకుండా చేసే అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపుపై బెంగళూరులోనే ఒక స్పష్టమైన హామీ తీసుకొని తెలంగాణకు తిరిగి రావాలని ఆమె హితవు పలికారు. మల్లికార్జున ఖర్గేను ఒప్పించి, మెప్పించి ఆయన ద్వారా కర్ణాటక ముఖ్యమంత్రికి అల్మట్టి ప్రాజెక్టుపై స్పష్టమైన సూచనలు వచ్చేలా చూడాలని కోరారు. అల్మట్టి ఎత్తు తగ్గింపుపై స్పష్టమైన ప్రకటనతోనే రేవంత్ రెడ్డి తెలంగాణలో అడుగు పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ నేతలపై ఎన్నికల కమిషన్‌కు**

# రఘునందన్ రావు ఫిర్యాదు

**జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఓటర్ ఐడీ కార్డులు పంచిపెట్టే దుకాణం పెట్టుకున్నారు**



**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 06**

హైదరాబాద్: ఎన్నికల కమిషన్‌కు ఎంపీ రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. ఓటర్ కార్డులను కాంగ్రెస్ నేతలు పంపిణీ చేయడంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఓటర్ ఐడీ కార్డులు పంచి పెట్టే దుకాణం పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ చేతుల్లోకి రావాల్సిన ఓటర్ కార్డులు.. కాంగ్రెస్ నేతల చేతుల్లోకి ఎలా వెళ్లాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. బహిరంగంగా ఓటర్ కార్డులను పంచుతుంటే ఎన్నికల కమిషన్, కమిషనర్లు ఎందుకు మాట్లాడటం లేదని ఎంపీ రఘునందన్ నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులను పంచుతున్న నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీకి ఎలా అర్హుడు అవుతాడని రఘునందన్ మండిపడ్డారు. 'నవీన్ యాదవ్‌కు ఓటర్ ఐడీ కార్డులు ఎవరిచ్చారు, కమిషనర్ ఇచ్చారా..? ఎన్నికల కమిషన్ ఇచ్చిందా..?' అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. చేస్తామంటే గగ్గోలు పెడుతున్న మేధావులు ఇలాంటి వాటి మీదా స్పందించాలని తెలిపారు. చేస్తామంటే ఓట్ల చోరీ అంటున్నారని, ఇది ఐడీ కార్డుల చోరీనా..? అని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో ఓటర్ ఐడీ కార్డులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడీ కార్డుల పంపిణీపై వెంటనే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

# ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు

**సీజేఐ గవాయ్‌పై దాడికి యత్నాన్ని చీకటి రోజుగా అభివర్ణించిన సీఎం రేవంత్ రెడ్డి**

**తొవ్వ డెస్క్ ,అక్టోబర్ 06**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ ట్వీట్ చేశారు. దేశ న్యాయవ్యవస్థలోని అత్యున్నత అధికారిపై దాడి చేసి బెదిరించడానికి జరిగిన దుర్మార్గపు ప్రయత్నాన్ని తాను మాటల్లో ఖండించలేనని చెప్పారు. ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇటువంటి పిరికి దాడులకు తాను భయపడబోనని ధైర్యంగా ప్రకటించిన ధైర్యవంతుడైన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ కి దేశ పౌరులతో కలిసి తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు రాసుకొచ్చారు.. సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ లాయర్ యత్నించాడు. కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని, తాను చలించడం లేదని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని వ్యాఖ్యానించారు.

# శివార్లను దాటి విస్తరిస్తున్న మహానగరం

**గడిచిన ముప్పై ఏళ్లలో హైదరాబాద్‌లో 267 నుంచి 519 చ.కి.మీ విస్తరణ**

**వెల్లడిరచిన స్పైర్‌యార్డ్స్ సంస్థ సిటీస్ ఇన్ మోషన్ నివేదిక**




దేశంలోని ప్రధాన నగరాలు కాంక్రీట్ జంగిల్స్‌గా మారుతున్నాయి. పట్టణాల్లోనూ పచ్చదనం తగ్గి, వాటి స్థానంలో నూతన భవనాలు, నిర్మాణాలు వస్తున్నాయి. దేశంలోని నగరాల్లో పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చేందుకు ఆవాసాలు, ఉపాధి కల్పనకు ఆఫీసుల నుంచి పరిశ్రమల వరకు కొత్త భవనాల నిర్మాణాలు చేపడుతున్నాయి. ఇవి నగరాలను దాటి శివార్లకు విస్తరిస్తున్నాయి. గత 30 ఏళ్లలో హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాల్లో బిల్డప్ ఏరియా (నిర్మాణాల విస్తీర్ణం) రెట్టింపైందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశంలోని పలు నగరాల విస్తరణపై స్పైర్ యార్డ్స్ సంస్థ 'సిటీస్ ఇన్ మోషన్?' పేరుతో ఓ నివేదికను రూపొందించింది. దానిలో దేశంలోని 8 ప్రధాన నగరాల్లో ప్రస్తుతం బిల్డప్ ఏరియా 4,308 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిందని చెప్పింది. గత 30 ఏళ్లలో 2,136 చదరపు కిలోమీటర్ల వరకు నిర్మాణలు వచ్చాయని తెలిపింది. వీటి పెరుగుదల ఏకంగా 98 శాతంగా ఉందని నివేదికలో పేర్కొంది. ఈ విస్తరణ నగరాలు ఆర్థిక వృద్ధి చోదకశక్తిగా నిలుస్తున్నాయని తెలిపింది. నగరాలలోని విధాన మార్పులు, నిరంతర మౌలిక సదుపాయాల కల్పన, ప్రపంచీకరణ, జనాభా వలసల వల్ల ఇదంతా జరుగుతుందని చెప్పింది. దీంతో నగరాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయని తెలిపింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం బిల్డప్ ఏరియా 519 చదరపు కిలోమీటర్లుగా ఉంది. 1995 నుంచి 2025 మధ్యకాలంలోనే 252 చదరపు కిలోమీటర్లు విస్తరించింది. అంటే కేవలం హైదరాబాద్ నగరంలోనే 95 శాతంగా పెరుగుదల కనిపిస్తుంది. భాగ్యనగరం నిజాం కాలం నుంచి భారత్‌లో ధనిక నగరంగానే ఉండేది. స్వతంత్రం వచ్చాక హైదరాబాద్ సంప్రదాయకంగా పారిశ్రామిక, ఔషధ కేంద్రంగా ఉంది. అయినప్పటికీ 1998లో పశ్చిమ హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ ప్రారంభం కావడంతో అంచెలంచెలుగా సిటీ రూపురేఖలు మారిపోయాయి. ముఖ్యంగా ఐటీ, ఐటీ ఆధారిత సేవల వైపు నగరం మార్పు చెందింది. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలను ఆకర్షించి వాటి కార్యాలయాలను నగరంలో స్థాపించేలా చేసింది. అదే సమయంలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం, నగరాన్ని దేశంలో ఇతర ప్రధాన నగరాలను కలిపే విదంగా జాతీయ రహదారుల విస్తరణ జరిగింది. నగరానికి వెలుపల ఓఆర్‌ఆర్ వంటి మౌలిక సదుపాయాలు రావడంతో నగర విస్తరణ, అభివృద్ధిలో వేగం పెరిగింది. ఇది స్థిరాస్తిరంగంగ వృద్ధికి దోహదం చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు తోడు సైబరాబాద్ నగరం రూపుదిద్దుకుంది. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాడిరది. దీంతో స్వరాష్ట్రంలో హైదారాబాద్ మరింత వేగంగా అభివృద్ధి చెందింది.

# బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు!

**- సుప్రీంకోర్టు తీర్పు శుభ పరిణామం.. హైకోర్టులోనూ సానుకూల తీర్పే వస్తుందని ఆశిస్తున్నాం**

**- రిజర్వేషన్ల అమలుకు పనిచేస్తాం - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క - న్యాయ ప్రక్రియలోనూ బీజేపీ, బీఆర్‌ఎసలు సహకరించాలి**

**- జూబ్లీహిల్స్ టికెట్ బీసీకే: పొన్నం - 42పై అన్ని వర్గాలూ సహకరించాలి - ప్రభుత్వ, పార్టీ పరంగానూ పోరాడి సాధిస్తాం: మహేశ్‌గౌడ్**





**న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబరు 6:** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర జరుగుతోందని, ఎవరెన్ని కుట్రలు చేసినా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన ఆయన.. హైకోర్టులోనూ సానుకూలమైన తీర్పే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ నేపథ్యంలో ఆదివారం రాత్రే మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో కలిసి భట్టి విక్రమార్క ఢిల్లీకి చేరుకున్నారు. న్యాయవాదులు, సంబంధిత అధికారులతో చర్చించారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు సుప్రీంకోర్టుకు వెళ్లారు. పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్టు తీర్పు వచ్చిన వెంటనే ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9పై కొంతమంది సుప్రీంకోర్టులో వేసిన కేసు వీగిపోయిందన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ అంశాన్ని తెలంగాణ ప్రభుత్వమే కాదని, దేశం మొత్తం గమనిస్తోందని చెప్పారు. రిజర్వేషన్లను అడ్డుకునేందుకు, ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేన్ల బిల్లుకు అసెంబ్లీలో మద్దతిచ్చి నట్లుగానే న్యాయప్రక్రియలోనూ బీజేపీ, బీఆర్‌ఎసలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. కేంద్రం, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఆమోదం పొందేలా చూడాలని బీజేపీ బీసీ ఎంపీలు ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్‌లను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్ల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రచారం కోసమే ఢిల్లీకి వచ్చామని రాంచందర్‌రావు అనడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. బీజేపీ అన్ని రకాల రిజర్వేషన్లకు వ్యతిరేమని ధ్వజమెత్తారు. సెంట్రల్ యూనివర్సిటీలో దళిత యువకుడి మృతికి రాంచందర్‌రావు కారకుడని ఆరోపించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని రెండు మూడు రోజుల్లో ప్రకటిస్తామన్నారు. అక్కడి నుంచి పోటీ చేసే అవకాశం వంద శాతం బీసీకే దక్కుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జీవో 9కు వ్యతిరేకంగా దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేయడం శుభ పరిణామమని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఈ నెల 8న హైకోర్టులోనూ ప్రభుత్వానికి అనుకూలంగానే తీర్పు వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా పోరాటం చేస్తామని, రిజర్వేషన్ సాధిస్తామని తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లు బీసీ రిజర్వేషన్ల అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. బీసీలకు 42 రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, బీసీల రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా వివిధ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లను ఉపసంహరించుకోవాలని ఎంపీ మల్లు రవి పిటిషనర్లకు విజ్ఞప్తి చేశారు. బీసీల రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుల్లో దాఖలైన పిటిషన్ల వెనక కేటీఆర్ హస్తం ఉందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ ఆరోపించారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన విషయంలో అన్ని రాజకీయ పార్టీలూ సహకరించాలని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ కోరారు. బీసీలకు 42 రిజర్వేషన్లు వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9 న్యాయస్థానాల్లో చెల్లదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న అన్నారు. సుప్రీంకోర్టు హైకోర్టుకు వెళ్లమని మాత్రమే చెప్పిందని గుర్తుచేశారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ రాజకీయం

**చిత్తశుద్ధి ఉంటే హైకోర్టులో బలంగా వాదించాలి: రాంచందర్‌రావు**



**హైదరాబాద్, అక్టోబరు 6:** స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే.. హైకోర్టులో బలమైన వాదనలు వినిపించి ఆ వర్గాలకు న్యాయం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. 'హైకోర్టులో ఒక కేసు పెండింగ్‌లో ఉన్నప్పుడు, అదే అంశంపై రిట్ పిటిషన్ దాఖలు చేస్తే, దానిని సుప్రీంకోర్టు తిరస్కరించడం, హైకోర్టులోనే వాదనలు వినిపించాలని సూచించడం సహజం. దీనిని కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారు.. ఏదో ఘనకార్యం సాధించినట్లు ప్రచారం చేసుకుంటున్నారు' అని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు బీజేపీ కట్టుబడి ఉంటుందని రాంచందర్‌రావు పునరుద్ఘాటించారు. కాగా, మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు ముస్లిం మైనారిటీ కార్యకర్తలు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు.

**కాంగ్రెస్ నేతలపై రఘునందన్ ఫిర్యాదు**

కాంగ్రెస్ నేతలు ఏ అధికారంతో ఓటరు కార్డులను పంపిణీ చేస్తున్నారని ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. ఇది ఓటరు కార్డుల చోరీ కాదా..? అని నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఓటరు కార్డుల పంపిణీ దుకాణం పెట్టుకున్నారని, దీనిపై స్పందించాలని కోరుతూ ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన సీఈవోను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం రఘునందన్‌రావు మీడియాతో మాట్లాడారు. బహిరంగంగా ఓటరు కార్డులను పంచుతుంటే ఎన్నికల కమిషన్ మాట్లాడటం లేదని, కొత్త ఓటరు కార్డులను పంచుతున్న నవీన్ యాదవ్ పోటీకి అర్హుడెలా అవుతారని నిలదీశారు.

## పామాయిల్ లక్ష్యం పూర్తిచేస్తారా?

# వైదొలుగుతారా?

**వారం రోజుల్లో ఏదో ఒకటి తేల్చుకొని ప్రభుత్వం వద్దకు రండి**

**ఇలా నిర్లక్ష్యంగా పనిచేస్తే 10 లక్షల ఎకరాల లక్ష్యం నెరవేరదు**

**పామాయిల్ కంపెనీల ప్రతినిధులపై మంత్రి తుమ్మల ఆగ్రహం**



**హైదరాబాద్, అక్టోబరు 6:** పది లక్షల ఎకరాల్లో పామాయుల్ తోటలు పెంచి... దేశంలో మొదటి స్థానంలో నిలవాలనే లక్ష్యంతో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి పామాయిల్ కంపెనీలు ఏమాత్రం సహకరించటంలేదని వ్యవసాయ, ఉద్యానశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తంచేశారు. ప్రైవేటు కంపెనీలు చేస్తున్న వ్యాపారానికి ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తున్నప్పటికీ... కంపెనీల నుంచి ఆశించిన సహకారం లభించటంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ నిర్ణీత వ్యవధిలో లక్ష్యం పూర్తిచేస్తారా? లేదంటే.. ఈ ప్రాజెక్టు నుంచి వైదొలుగుతారా? అనేది తేల్చుకోవాలని హెచ్చరించారు. వారం వ్యవధిలో కంపెనీల యాజమాన్యాలతో చర్చించి, ప్రతిపాదనలతో రాష్ట్ర ప్రభుత్వం ఎదుటకు రావాలని కంపెనీల ప్రతినిధులకు తుమ్మల సూచించారు. తదుపరి నిర్వహించే సమావేశానికి.. పామాయుల్ కంపెనీల యజమానులను కూడా ఆహ్వానించాలని, సీఎం రామకృష్ణారావు కూడా ఈ సమీక్షలో పాల్గొంటారని తుమ్మల తెలిపారు. అప్పుడు తాడో, పేడో తేల్చుకోవాల్సిందేనని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఏడాదికి 2 లక్షల ఎకరాల చొప్పున, ఐదేళ్లలో 10 లక్షల ఎకరాల్లో పామాయుల్ తోటలు పెంచాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని, మిగిలిన మూడేళ్లలో ఈ లక్ష్యం పూర్తికావాల్సిందేనని టార్గెట్ విధించారు. సచివాలయంలో సోమవారం 13 పామాయుల్ కంపెనీల ప్రతినిధులు, ఉద్యానశాఖ, ఆయిల్‌ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పామాయుల్ కంపెనీల ప్రతినిధులపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. పామాయుల్ లక్ష్యాన్ని కొన్ని కంపెనీలు ఎక్కువ తీసుకున్నాయని, నిర్ణీత వ్యవధిలో టార్గెట్ పూర్తిచేయటం చేతకాకపోతే వైదొలగాలని హెచ్చరించారు. రెండు, మూడు జిల్లాలు ఒకే కంపెనీకి ఉన్నప్పుడు తలకు మించిన భారం అనిపిస్తే వదులుకోవాలని సూచించారు. ఉద్యానశాఖ అధికారులు కూడా ఈ ఏడాది చేసిన ప్రణాళికను మార్చాలని, ఇప్పుడున్న లక్ష్యాన్ని రెండింతలు చేయాలని, ఏడాదికి 2 లక్షల ఎకరాలు లక్ష్యాన్ని నిర్దేశించాలని, మూడేళ్లలో 10 లక్షల ఎకరాలకు పామాయిల్ సాగు విస్తీర్ణం చేరుకోవాల్సిందేనని తుమ్మల సూచించారు. కంపెనీల పనితీరు సక్రమంగా లేనప్పుడు ఒప్పందం రద్దు చేసుకోవాల్సిందేనని, ఏవైనా న్యాయపరమైన సమస్యలు వచ్చినా ప్రభుత్వం ఎదుర్కొంటుందని తెలిపారు. అవసరమైతే పోలీసులను పెట్టయినా ఆయా కంపెనీల నుంచి పామాయుల్ తోటలను స్వాధీనం చేసుకుంటామని, ఇతరులతో పనిచేయిస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.72 లక్షల ఎకరాల్లో 73,696 మంది రైతులు పామాయిల్ సాగుచేస్తున్నట్లు వివరించారు. ఖమ్మం జిల్లా కొణిజర్లలో గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న సీడ్ గార్డెన్ పనులు వేగవంతం చేయాలని, దేశంలోనే మొట్టడమొదటిదైన సీడ్ గార్డెన్ నుంచి స్థానిక వాతావరణ పరిస్థితులు తట్టుకునే కొత్త హైబ్రీడ్ పామాయిల్ మొక్కల ఉత్పత్తి జరుగుతుందని, ఇది రైతులకు లాభదాయకమని, రానున్న రోజుల్లో తెలంగాణ పామాయిల్ హబ్‌గా మారుతుందని పేర్కొన్నారు.

# అడుగుకో వాహనం.. ఆగమాగం!

**చౌటుప్పల్ వద్ద ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ జామ్**

**హైదరాబాద్‌లో కిటకిటలాడిన బస్సులు, మెట్రో రైళ్లు**




**చౌటుప్పల్ రూరల్/కేతేపల్లి/హైదరాబాద్ సిటీ, అక్టోబరు 6:** దసరా సెలవులకు ఊళ్లకు వెళ్లిన వారందరూ తిరిగి హైదరా బాద్‌కు పయనం కావడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) కిక్కిరిసిపోయింది. చౌటుప్పల్ మండల పరిధిలోని రెడ్డిబావి నుంచి తూఫ్రాన్‌పేట వరకు వేలాది వాహనాలు హైవేపై బారులుతీరాయి. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు రద్దీ నెలకొనడంతో చౌటుప్పల్ పట్టణమంతా వాహనాలతో నిండిపోయింది. పట్టణంలో నాలుగు కిలోమీటర్ల మేర ప్రధాన రహదారితోపాటు సర్వీసు రోడ్డుపైనా ట్రాఫిక్ స్తంభించింది. పంతంగి టోల్ ప్లాజాను దాటడానికి వాహనదారులకు అరగంటపైగా సమయం పట్టింది. సాధారణ రోజుల్లో ఇక్కడి నుంచి 35వేల వాహనాల రాకపోకలు సాగిస్తుండగా.. సోమవారం అదనంగా మరో 25వేల వాహనాలు ప్రయాణించాయి. పండుగ సెలవులకు వెళ్లి తిరిగి వచ్చిన ప్రయాణికులతో హైదరాబాద్‌లో బస్సులు, మెట్రో రైళ్లు కిటకిటలాడాయి. విజయవాడ వైపు నుంచి వచ్చిన వందలాది మంది ప్రయాణికులు ఒకేసారి ఎల్బీనగర్ మెట్రో స్టేషన్‌కు రావడంతో ఊపిరాడని పరిస్థితి నెలకొంది. హన్మకొండ నుంచి వచ్చిన వారు ఉప్పల్ మెట్రోస్టేషన్, నిజామాబాద్ నుంచి వచ్చిన వారు మియాపూర్ స్టేషన్, కరీంనగర్ నుంచి వచ్చిన వారు జేబీఎస్ స్టేషన్‌లో బారులుదీరడంతో మధ్యాహ్నం వరకు మెట్రో రైళ్లలో కాలు పెట్టలేని పరిస్థితి నెలకొంది. సోమవారం 5 లక్షల మార్కును దాటినట్లు మెట్రోవర్గాలు చెబుతున్నాయి. సికింద్రాబాద్, కాచిగూడ, బేగంపేట, చర్లపల్లి, లింగంపల్లి రైల్వే స్టేషన్లలోనూ ప్రయాణికులతో తీవ్ర రద్దీ నెలకొంది. కాగా, చౌటుప్పల్ నుంచి హయత్‌నగర్, ఎల్బీనగర్ చేరుకోవడానికి సాధారణ రోజుల్లో 40 నిమిషాల సమయం పడితే, సోమవారం ఏకంగా 2.30 గంటలపైగా పట్టింది.

# ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి కృషి

**- యాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు**

**- యాఫీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం**





**హుజురాబాద్, అక్టోబర్ 06 :**
ఎల్ఐసి ఏజెంట్లు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని లియాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని దర్శిని ఫంక్షన్ హాల్ లో లియాఫీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఇటీవల జరిగిన ఎల్ఐసి ఏజెంట్లు ఎన్నికల్లో గెలుపొందిన నాయకులందరూ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ... ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి లియాఫీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా లియాఫీ పోరాట ఫలితంగానే ఇటీవల కేంద్ర ప్రభుత్వం పాలసీలపై జీఎస్టీ రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు లియాఫీ పోరాటం చేస్తున్నదన్నారు. ఏజెంట్లు ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏజెంట్ల సమస్యల పై పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మునగాల సమ్మారావు, కోశాధికారి గంట సంపత్, మీడియా ఆర్గనైజర్లుగా కుడుతాడి బాపురావు, పంజాల తిరుపతి, సత్యరాజ్, బత్తుల రాజలింగం, ఉపాధ్యక్షులుగా, జాయింట్ సెక్రెటరీలుగా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా, అడ్వైజర్లుగా, మహిళా విభాగం ఆర్గనైజర్ లుగా మాటికె స్వప్న, ఆకుల లలిత, ఇంద్రాదేవి, మల్లీశ్వరి, స్వరూప, మంజుల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# వివాహ నిశ్చితార్థ వేడుకలు

**బిసి ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని**

**సంజయ్ కుమార్ వివాహ నిశ్చితార్థము వేడుకలు**

**పాల్గొన్న బిసి ఆజాద్ ఫెడరేషన్ నాయకులు,**

**రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు**



**కేశవపట్నం, అక్టోబర్ 06**
బిసి ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నిశ్చితార్థము వేడుకలు కరీంనగర్ జిల్లా కేశవపట్నం లోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి జినుకల లక్ష్మణరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్థానిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**- సంక్షేమం,అభివృద్ధి కాంక్షించి చేరుతున్నట్లు వెల్లడి**

**పార్టీ,ప్రణవ్ నాయకత్వమే మాకు ప్రాధాన్యం..**

**వీణవంక మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం**



**హుజురాబాద్, అక్టోబర్ 06**
స్థానిక సంస్థల నోటిఫికేషన్ దగ్గరికొస్తున్న కొద్దీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ కనిపిస్తుంది.ఓ వైపు ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం చేస్తూనే,క్యాడర్ లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు .వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామం నుండి బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పెద్ద ఎత్తున పలువురు నాయకులు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు,రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామని వీణవంక మండలం నుండి ఎక్కువ మెజారిటీ స్థానాలు అందిస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అందించని ప్రభుత్వానికి ఓట్లు అడిగే హక్కు లేదు

## కమలాపూర్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తాం - హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**కమలాపూర్,హుజురాబాద్ అక్టోబర్ 16:**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకోసం కష్టపడి గెలిపించిన , నాయకులకు ఇప్పుడు తాను అండగా నిలబడి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారిని గెలిపించే ందుకు కష్టపడతానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు.సోమవారం కమలాపూర్ పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడు తూ..హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కేసీఆర్ వందల కోట్లు వెచ్చించారని గుర్తుచేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్కదాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని తెలిపారు. రైతులు యూరియా కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతుండగా, యూరియా అందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు అడిగే హక్కే లేదని స్పష్టం చేశారు.ప్రజలతో మమేకమై, వారి విశ్వాసం గెలుచుకున్న వారికి మాత్రమే టికెట్లు కేటాయిస్తామని అన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగానే ఉందని, హుజురాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక సీట్లు గెలిపించి కేసీఆర్ కి కానుకగా అందిస్తామన్నారు.బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో వర్గ రాజకీయాలు ముదిరిపోయాయని, కానీ బీఆర్ఎస్‌లో మాత్రం ఒక్కటే వర్గం "కేసీఆర్ వర్గం" అని స్పష్టం చేశారు.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కూడా హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం మీద గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 9 నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.అదే సమయంలో, ఉప్పల్ గ్రామం రైల్వే బ్రిడ్జ్ నిర్మాణ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పూర్తిచేసినా, మధ్యలో కేంద్ర ప్రభుత్వం పనులు నిలిపివేసిందని విమర్శించారు. ప్రస్తుత రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సుంకవల్లినిసన్మానించిన ఉట్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ

**అశ్వరావుపేట, అక్టోబర్ 6**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వరావుపేట నియోజకవర్గంఅశ్వరావుపేట మండలం ఊట్లపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులుకొవ్వాసి దుర్గా రావుఆధ్వర్యంలోసోమవారం ఆత్మ కమిటీచైర్మన్ సుంకపల్లివీరభద్ర రా వుకి ఘన%శీ%గా సన్మానించడం జరి గింది ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు మా ట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చి నమంత్రులుబట్టి విక్రమార్క పొంగు లేటి శ్రీనివాసరెడ్డితుమ్మల నాగేశ్వ రరావుకి ఈ నియోజకవర్గం ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలియజేస్తు న్ననని అన్నారు నాకుఇచ్చినఈ అ వకాశాన్ని నియోజకవర్గ వ్యాపితం గా ఉన్న రైతులకు ప్రజలకు అందరి కీ ఉపయోగపడేలా పనిచేస్తానని అ న్నారుఈకార్యక్రమంలో గ్రామ కమి టీ ఉపాధ్యక్షులుకోడూరు శ్రీనివాస రావుసుంకవల్లి శంకర్ బాబు దుద్దు పూడి సతీష్ కరటూరివాసు సుంక వల్లి రజినిబండారు శ్రీనివాసరావు సత్యం



రామకృష్ణ. చక్రధర్ రావు నల్ల సత్యనారాయణ పెనుగొండ సత్యనారాయణ.గుత్తుల సత్తిరెడ్డి. సాదు జోషి. తెల్లం రాము. మొగిలి రాంబాబుబేతి నాగబాబు కురుసం బాబురావుశివమధుమనుగొండ కృ ష్ణ మంతెనవర్మతదితరులు పాల్గొ న్నారు


# జాయింట్ సర్వేను ప్రారంభిం చిన ప్రభుత్వం



**అశ్వరావుపేట, అక్టోబర్ 6**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంఅశ్వరావుపేటమండలంలోని రామ న్నగూడెం గ్రామ సర్వేనెం 30 3639 లలోఉన్న భూసమస్యను పరిష్కా రం కోసం సోమవారంరెవిన్యూ మరి యుఅటవీ శాఖల మధ్య జాయింట్ సర్వేను ప్రభుత్వం ప్రారంభించింది. రామన్నగూడెం ఆదివాసి గిరిజను లు కొన్ని సంవత్సరాలుగా అనేక దశలవారీగా పోరాటాలు చేస్తున్న ప్పటికీ ప్రభుత్వ పట్టించుకోవడం లేదని ఈ మధ్యకాలంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు ఎనిమిది రోజులుగా నిరవధిక నిరాహారదీక్షనుచేయ డం ప్రభుత్వం జాయింట్ సర్వే నిర్వ హించి సమస్యను పరిష్కరిస్తానని ఆదేశాలు జారీ చేయడంతో నిరవధి క నిరాహార దీక్ష విరమించిన సంగ తి తెలిసిందే.ప్రభుత్వ ఆదేశాల ప్ర కారం రెవెన్యూ అటవీ శాఖ అధికా రుల సమక్షంలో ఈరోజు జాయింట్ సర్వే ను ప్రారంభించి సరిహద్దులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమములో అశ్వారావుపే ట మండల తహశీల్దార్ సిహెచ్ రా మకృష్ణ, సర్వేయర్లు నాగరాజు, రెవి న్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ రెవిన్యూ సి బ్బందిఅటవీ శాఖ నుండి అశ్వారా వుపేట రేంజర్ మురళి మరియు ఇ తర సిబ్బంది, అటవీ అభివృద్ధి సం స్థ నుండి కొత్తగూడెంసత్తుపల్లి డి ఎం చంద్రమోహన్, గణేష్, కార్పొరే షన్ రేంజర్ చంద్రకళ, డిప్యూటీ రేం జర్ రవి కుమార్ గ్రామస్తులు మడ కంనాగేశ్వరరావు గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిప్రతిభా పురస్కారం అందుకున్న సాత్విక్

**అశ్వరావుపేట, అక్టోబర్ 6**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంవిశ్వజ్యోతి సంక్షేమ సంఘం లాలా పేట,సికింద్రాబాద్ వారు ప్రతీ ఏటా విశ్వకర్మ బిడ్డలకు అందించే విద్యా జ్యోతిప్రతిభాపురస్కారానికి అశ్వా రావుపేటకు చెందిన సిద్ధాంతపు సా త్విక్ సాయికుమారాచార్యులు ఎం పికయ్యాడు. ఆదివారంలాలాపేట లోని విశ్వజ్యోతి భవనంలో అత్యంత వైభవంగా జరిగినసంస్థ42వ వా ర్షికోత్సవవేడుకలలో విశ్వజ్యోతి మ హిళావిభాగం అధ్యక్షురాలు శార ద విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం సభాప తి తెలుగు విశ్వవిద్యాలయ పూర్వరి జిస్ట్రార్ డాక్టర్ త్రిమూర్తుల గౌరీశంక ర్, యాదాద్రి ఆలయ పున:నిర్మాణ శిల్పాచార్యులు ,స్థపతి పద్మశ్రీ డాక్ట ర్ వేలుఆనందాచార్యచేతులమీదు గా జ్ఞాపికనగదుబహుమతి ధృవీక రణపత్రాన్ని అందుకున్నాడు10వ తరగతిలో 572 మార్కులు సాధిం చి అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణుడైన విశ్వకర్మబిడ్డగాఈపురస్కారాన్ని అందిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు చింతపట్ల విష్ణుచారి తెలిపారు. సా త్విక్ పై చదువులలో రాణించాల ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ డాక్టర్ పెదపాటి నాగేశ్వరరావు, తెలంగాణా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మాతృసంఘం అధ్యక్షులు తెలం గాణా రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ వేములవాడ మదన్మోహనాచార్య ప్రముఖ పా రిశ్రామికవేత్త బ్రహ్మశ్రీ టిపోజు



పాం డురంగాచార్యులు, సంస్థ కార్యదర్శి చింతపట్ల మహేశ్వరాచారి వి.యస్ ఉదయ్ కుమార్, ట్రస్ట్ ఛైర్మన్ చింత పట్ల సాయిబాబా తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్సు సి.ఇ.ఒ చింతపట్ల వెంకటా చారి, బ్రహ్మశ్రీ ఆలేటి సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారువార్షికో త్స వంలోభాగంగానిర్వహించినసాం స్కృతికకార్యక్రమాలు అలరించా యి.

# ఎన్నికల నిబంధనల ప్రకారం నడుచుకోవాలి

## హుజురాబాద్ ఎన్నికల సహాయ అధికారి, ఎంపీడీవో తూర్పాటి సునీత

**హుజురాబాద్, అక్టోబర్ 06**
స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి అధికారి ఎన్నికల సంఘం రూపొందించిన నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని హుజురాబాద్ ఎన్నికల సహాయ అధికారి, ఎంపీడీవో తూర్పాటి సునీత అన్నారు . సోమవారం పంచాయతీ రాజ్ ఎన్నికలలో భాగంగా హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో గల రైతు వేదికలో హుజురాబాద్ మండలంలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, ప్రెసిండింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమము జరిగింది. ఈ సందర్భంగా టిఓటి



టి.మాధవరావు మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ఎన్నికల విధులు నిర్వహించే వారు ఎవరైనా నిబంధనలో ప్రకారమే పని చేయాలనీ అన్నారు. ఎన్నికల అధికారుల విధులు బాధ్యతల గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కిరణ్, సూపరింటెండెంట్ వేణుగోపాల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈశా ఇల్లుతో సమానం

జీవితంలో ఎదురయ్యే కష్టాలు, ఇబ్బందిపెట్టే సంఘటనలు ఎన్నో పాఠాల్ని నేర్పుతాయని, వాటిని అర్థం చేసుకుంటే మరింత ధైర్యంగా ముందుకు వెళ్లొచ్చని చెప్పింది అగ్ర కథానాయిక సమంత. ఇన్‌స్టాగ్రామ్‌తో అభిమానులతో ముచ్చటించిన ఈ భామ వ్యక్తిగత విషయాలతో పాటు సినిమా సంగతుల్ని కూడా వారితో పంచుకుంది. నేటికాలంలో విద్యార్థులు ఒత్తిడిని జయించడం చాలా ముఖ్యమని, మంచి స్నేహాలు ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసి ఒత్తిడిని దూరం చేస్తాయని, కాలేజీ రోజుల్లోని స్నేహితులు అండగా ఉన్నారు కాబట్టే తాను కష్టాలను జయించానని చెప్పుకొచ్చింది సమంత. ఈషా ఫాండేషన్‌ను తరచూ సందర్శించడం వెనక ఉద్దేశ్యమేమిటని ఓ అభిమాని అడగ్గా.. ఆ ప్రదేశం తనకు ఇంటితో సమానమని, అక్కడకు వెళ్తే ఏదో తెలియని ప్రశాంతత లభిస్తుందని చెప్పింది. తెలుగులో కొంత గ్యాప్ తీసుకున్నానని, స్వీయ నిర్మాణంలో నటిస్తున్న 'మా ఇంటి బంగారం' చిత్రం ఈ నెలలోనే ప్రారంభమవుతుందని సమంత తెలిపింది. 'మా ఇంటి బంగారం' చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాతో పాటు 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' సిరీస్‌లో నటిస్తున్నది సమంత.

# విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం..

### సురక్షితంగా బయటపడ్డ రౌడీ హీరో



సినీ నటుడు విజయ్ దేవరకొండకు పెను ప్రమాదం తప్పింది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి సమీపంలో ఆయన కారు ప్రమాదానికి గురైంది. ఆయన కారును బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదం నుంచి విజయ దేవరకొండ సురక్షితంగా బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. విజయ్ దేవరకొండ ఆదివారం సాయంత్రం పుట్టపర్తి సత్యసాయి సమాధిని దర్శించుకున్నాడు. అక్కడి నుంచి సోమవారం హైదరాబాద్‌కు బయల్దేరాడు. ఈ క్రమంలో ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక వరసిద్ధి కాటన్ మిల్లు సమీపంలోని మలుపు వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారు బొలెరో వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో విజయ్ దేవరకొండ కారు ముందుభాగం స్వల్పంగా దెబ్బతింది. అయితే కారులో ప్రయాణిస్తున్న విజయ్ దేవరకొండ, మేనేజర్ రవికాంత్ యాదవ్, డ్రైవర్ అందె శ్రీకాంత్ ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదం అనంతరం విజయ్ దేవరకొండ స్నేహితుని కారులో అక్కడి నుంచి హైదరాబాద్ బయల్దేరాడు. విజయ్ దేవరకొండ కారు అతివేగంగా ఉండటంతో బ్రేక్ వేసిన కంట్రోల్ కాక ముందు వాహనాన్ని ఢీకొన్నట్లు ప్రత్యక్ష సాక్షులు ద్వారా తెలుస్తోంది. విజయ్ దేవరకొండ ప్రయాణిస్తున్న కారుకు పోలీసులు ఓవర్ స్పీడ్ లో భాగంగా ఫైన్ వేసినట్లు కూడా సమాచారం. కాగా, డ్రైవర్ శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు ఉండవల్లి ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# దసరా డైరెక్టర్‌తో 'కిల్' రాఘవ..

### నాని ది ప్యారడైజ్‌పై సూపర్ హైప్




టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్ ఈ చిత్రంలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఇటీవలే విడుదల చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. కిల్ యాక్టర్ రాఘవ ఈ సినిమాలో కనిపించబోతున్నాడు. ది ప్యారడైజ్‌లో భాగం కావడం పట్ల ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నాడు రాఘవ. శ్రీకాంత్ ఓదెల రాఘవతో స్క్రిప్ట్ డిస్కషన్స్‌లో పాల్గొన్నాడని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ సందర్భంగా శ్రీకాంత్ ఓదెల–రాఘవ కలిసి దిగిన ఫొటో ఒకటినెట్టింట ట్రెండింగ్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం త్వరలోనే రాఘవ పోర్షన్‌కు సంబంధించిన సన్నివేశాలను షూట్ చేయబోతున్నారట. ది ప్యారడైజ్ పాన్ ఇండియా సినిమా కాదని.. పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ అని అంటున్నాడు రాఘవ. ఈ చిత్రాన్ని 2026 మార్చి 26న ప్రధాన భారతీయ భాషలతోపాటు ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు రెడీ అవుతున్నారు మేకర్స్.

వైల్డ్ రైడ్ ఎలా ఉండబోతుందో తెలియజేస్తూ విడుదల చేసిన చరిత్రలో అందరూ చిలకలు, పావురాల గురించి రాసిర్రు కానీ గదే జాతిలో పుట్టిన కాకుల గురించి రాయలే. ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా జమానాకెళ్లి నడిచిన శవాల కథ. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పోసి పెంచిన ఓ జాతి కథ.. నా కొడుకు నాయకుడైన కథ.. అంటూ డార్క్ షేడ్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతున్న డైలాగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. హింస, రక్తపాతం, తుపాకులు, గ్లోరీ, ఒక మనిషి.. అంటూ షేర్ చేసిన లుక్‌లో నాని రెండు జడలు, సిక్స్ ప్యాక్ బ్యాడీ, గన్స్‌తో కనిపిస్తూ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాడు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో కావడం, మరోవైపు నాని–అనిరుధ్ కాంబోలో జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత వస్తున్న సినిమా అవడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

### బ్లాక్ డ్రెస్సులో

# జాన్వీ కపూర్ గ్లామర్ షో

ముంబై: జాన్వీ కపూర్ తన ఫ్యాషన్ లుక్స్‌తో స్టన్ చేస్తోంది. జాన్ గల్లియానో బ్లాక్ కలర్ డ్రెస్సులో జిగేల్మంది ఆ బ్యూటీ. 1986 ఫాలన్ ఏంజిల్స్ కలెక్షన్‌కు చెందిన డ్రెస్సింగ్‌ను జాన్వీ ధరించింది. ఫ్రాన్స్ ఉద్యమ కాలంతో 1986 కలెక్షన్‌కు లింకు ఉన్నది. ప్రాచీన గ్రీకు, రోమన్స్‌కు చెందిన సాధారణ స్టయిల్‌లో డ్రెస్సు ఉంటుంది. గల్లియానో డిజైన్‌లో చాలా లైటర్ ఫ్యాబ్రిక్స్ ఉంటాయి. బ్లాక్ చార్‌కోల్ షేడ్‌లో ఉన్న సీజర్ ప్లీట్ డ్రెస్సును జాన్వీ వేసుకున్నది. ఆ ఔట్‌ఫిట్‌కు స్కాలోప్ నెక్‌లైన్ ఉంది. లాంగ్ స్లీవ్స్, కర్వ్ పౌచ్ ప్యాకెట్లు కూడా ఉన్నాయి. ఇక షర్ట్‌కు కూడా క్రాసోవర్ సీజర్ కట్టింగ్‌తో డిజైన్ ఉంది. రియా కపూర్ ఈ డ్రెస్సును స్టయిల్ చేసింది. ఈ ఔట్‌ఫిట్‌కు తగినట్లు హై హీల్స్ వేసుకుంది జాన్వీ. క్లచ్ అండ్ డార్క్ సన్‌గ్లాసెస్ కూడా పెట్టుకుంది ఆ క్యూటీ.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# స్థానిక పోరులో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి




తొవ్వ, కేసముద్రం, అక్టోబర్ 06: సిపిఐ మండల ఎన్నికల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి పిలుపు స్థానిక పోరులో ప్రజా సమస్యల పరిష్కార కోసం నిరంతరం పోరాడే సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారధి రెడ్డిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ధర్మన్న భవన్ సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల అత్యవసర ఎన్నికల సమావేశం మంద శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి. విజయసారథి, బి. అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రాబోతున్న ఎంపీటీసీ జడ్పిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలకు మండలంలోని కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే,ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో సయోధ్యకుదురుచుకొని ముందుకు పోయామన్నారు వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్తో సయోధ్య కై చర్చలు జరుగుతున్నాయన్నారు ఈ ఎన్నికల్లో కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఎన్నికలకు సన్నద్ధం కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మలిదశ తెలంగాణ ఉద్యమం మానుకోట జిల్లా ఉద్యమం అనునిత్యం కేసముద్రం ప్రజా, ఉద్యోగ, కార్మిక, రైతాంగ, విద్యార్థుల సమస్యలపై అనునిత్యం పోరాడుతున్నామని సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. మండలంలో నాలుగు ఎంపీటీసీ, నాలుగు సర్పంచ్, 50 వార్డు మెంబర్లు గా పోటీ చేస్తామన్నారు. నిత్యం ప్రజల కోసం ఉద్యమించే సిపిఐ అభ్యర్థుల కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్, మంద భాస్కర్, మడత నారాయణ, పూజారి రవి, కౌంటం ఉపేందర్, వడ్డెబోయిన లక్ష్మీ నరసయ్య, అందే గురువయ్య ,నల్ల మాస వీరస్వామి , కరుణాకర్, చొప్పరి వెంకటయ్య, గుండెల కొమరయ్య, దాసరి సాయిలు, భూక్య శ్రీను, భూక్య దేవేందర్, జూకంటి రవి, రాజబోయిన శ్రీను, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం

**తొవ్వ, నరసింహులపేట, అక్టోబర్. 06**



నరసింహుల పేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం లో సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ సంస్థాగత సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, మాజీ సర్పంచ్ లు కుంభం సువీర్ రెడ్డి,యల్లు మధుసూదన్ రెడ్డి, పార్టీ నాయకులు మహ్మద్ ఖాజామియా, నెలకుర్తి నర్సింహారెడ్డి, మాజీ దేవస్థానం ఛైర్మెన్ మిరియాల వెంకన్న, బొల్లం రమేష్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్, కొత్త రవీందర్ రెడ్డి, నేతవత్ రవి, బానోత్ సురేష్, సోషల్ మీడియా మారపంగు వీరన్న తో పాటు వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# అందరికీ అండగా ఉంటా –

## ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్



తొవ్వ,అక్టోబర్ 6. చౌటుప్పల్ : చౌటుప్పల్ మండల పరిధిలోని కుంట్ల గూడెం గ్రామానికి చెందిన చిల్లపల్లి రవి ఆరోగ్య పరిస్థితి బాగాలేదని ప్రతి నెల వైద్య ఖర్చుల నిమిత్తం మెడిసిన్ కోసం 25 వేలకు పైగా ఖర్చు అవుతున్నాయని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్న కి తెలియపరచడం జరిగింది. వెంటనే ఆయన రెండు నెలలకు సరిపడా 50 వేల రూపాయల ఖరీదు గల మెడిసిన్ ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యుల ద్వారా వారికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సభ్యులు బండమీది కిరణ్ కుమార్ బండమీది రాజు గంజి సునీల్ కంచర్ల ప్రేమ్ దాస్ కొలన్ నరేష్ రాఘవేందర్ విక్రం ప్రదీప్ యాదగిరి, కోల మహేష్,తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గేలుపునకు కార్యకర్తలు సైనికులవలే పని చేయాలి.

## -ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్.



బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 6. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు సైనికుల వలే పని చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. సోమవారం బయ్యారం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు తాత గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి పలు సూచనలతో దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి హరిప్రియ మాట్లాడుతు బయ్యారం మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలు 1 జడ్పీటీసీ స్థానం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకునే విదంగా ప్రతి ఒక్క లీడర్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని అదేవిధంగా 29 గ్రామపంచాయతీలు అన్ని సర్పంచ్ లు గెలవాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ, మురళి కృష్ణ,అంగోత్ బిందు,సింగారం శ్రీను,ఏనుగుల ఐలయ్య,లక్ష్మణ్ నాయక్,జగన్,రేపాకుల వెంకన్న,అంగోత్ శ్రీ కాంత్,జర్పుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడే సిపిఐ పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించండి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి అక్టోబర్ 6:**




రామన్నపేట మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం రచ్చ యాదగిరి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తులు అవగాహన ప్రకారం ఉంటాయని సిపిఐ పార్టీ ఎల్లప్పుడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక త్యాగాలు చేసిందని, పదవులు కూడా త్యాగం చేసిందని కావున ప్రజలందరూ గమనించి సిపిఐ పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీలుగా, సర్పంచ్,వార్డ్ నెంబరులు గా గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి. నరసింహ, సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సహాయ కార్యదర్శి కళ్ళెం రామచంద్రం,సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, వీరమల్ల ముత్తయ్య, భగవంత గంగాపురం వెంకటయ్య ,గాలయ్య, ఊట్కూరి కృష్ణ , కళ్ళెం జగన్నాథం, శివరాత్రి సమ్మయ్య ,పెండం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి:అక్టోబర్ 6: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని యూత్ కాంగ్రెస్ రామన్నపేట సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ మేకల జలేందర్ అన్నారు. రానున్న జెడ్పిటిసి ఎంపిటిసి తోపాటు సర్పంచ్- వార్డు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దుమ్మురెపుతుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హాయంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ ను అందించామని, రైతులకు రుణమాఫీ చేసామని, మహిళలకు గ్యాస్ సిలిండర్ అందించామని. రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు అన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాటలు చెప్తూ కాలయాపన చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చేతలతో ప్రతిపక్షాల కు సమాదానం చెప్తుందని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రక్షణ చట్టాలు ఏర్పాటుకి సిద్ధం కావడం న్యాయవాదుల విజయం

**. లాయర్స్ పోరం అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**



**తొవ్వ, అక్టోబర్ 6.సంస్థాన్ నారాయణపూర్ :** లిగజ్వేల్ పట్టణకేంద్రం లోని ప్రధాన కోర్టు ఆవరణలో గజ్వేల్ అడ్వకేట్స్ బార్అసోసియేషన్ అధ్యక్షుడు పందరి తో కలిసి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్స్ తిరుగుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పటు కోసమై ఉద్యమించాలని చైతన్య పరుస్తున్నాం మా ఉద్యమాలకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం లా మినిస్టర్ రక్షణ చట్టాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించడం చాలా సంతోషకరం రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికలలో న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయడం కోసం బార్ కౌన్సిల్ మెంబర్గా పోటీ చేస్తున్నాను మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాండారి, న్యాయవాదులు బింగి భాస్కర్ కరుణాకర్, బాలకృష్ణ, కుమార్,అంజలి,తదితరులు పాల్గొన్నారు,

# కల్వల గ్రామంలో కళాకారుల అవగాహన సదస్సు..

**తొవ్వ,కేసముద్రం, అక్టోబర్ 06:**



కేసముద్రం మండలంలోని కలవల గ్రామంలో సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత మూఢనమ్మకాలు, ఆరోగ్య పరిరక్షణ ,సామాజిక రుగ్మతల పై కళాకారులు పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు దర్శనం యుగేందర్ ,గిద్దె రాంనర్సయ్య ,మెరుగు రవీందర్ గౌడ్, బొడ్డు కుమారస్వామి, ఆరేపల్లి నరేష్, బోడ పరమేష్, పందుల బిక్షపతి, కొదమూరు కీర్తి, డాంకీ రోజా, వజ్జా రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు



**తొవ్వ, నెల్లికుదురు, అక్టోబర్ 06**

అభివృద్ధి ప్రదాత, మానుకోట ప్రజల ఆశ కిరణం, పేదల పెన్నిధి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్ లో మండల పార్టీ ఆధ్వర్యంలో నిరాడంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెదల్లా యాదవ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ లు గ్రామ శాఖ అధ్యక్షులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏకైక నేత ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అని కొనియాడారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తూ అందిస్తున్న నేత ఎమ్మెల్యే అన్నారు. అలాంటి నేత ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ప్రజాక్షేత్రంలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, ఆకుతోట సతీష్, పట్నం శెట్టి నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్ది రాజేష్ పటేల్, మండల నేతలు పులి వెంకన్న, వెన్నం క్రాంతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, రావుల సతీష్, పెరుమాండ్ల రాజు గౌడ్, పెరుమాండ్ల మల్లేశం గౌడ్, కాలేరు మల్లేశం, గుగులోతు భాస్కర్ నాయక్, సుందర్ నాయక్, కూరపాటి వెంకటేశ్వర్లు, జంగా వంశీ యాదవ్, ఆయా గ్రామాల ముఖ్య నేతలు తదితరులున్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో రైతు ఉరివేసుకుని ఆత్మహత్య



తొవ్వ, కేసముద్రం, అక్టోబర్ 06:

ఆర్థిక ఇబ్బందులతో రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం శివారు పీక్ల తండకి చెందిన గుగులోత్ భాస్కర్ (37) తండ్రి బాలాజీ వృత్తిరీత్యా వ్యవసాయం అతడికి ఇద్దరు కుమారులు అజయ్, చరణ్ భార్య సరిత ఉన్నారు. అతనకి సర్వే నెంబర్ 150/93 లో 03 ఎకరాల 14 గుంటలు భూమి కలదు. గ్రామంలో ఇతర కొంత భూమిని కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. మూడుసార్లు ఎంజాయ్మెంట్ సర్వే చేసిన రైతుకు పట్టాదార్ పాస్ పుస్తకాలు లేనందున వ్యవసాయం కొరకు పెట్టుబడికి , ఇద్దరు పిల్లల చదువులకు ఆర్థికపరంగా తీవ్ర ఇబ్బందులు పడడంతో మనస్థాపానికి గురై మద్యం సేవిస్తూ కుటుంబంలో గొడవపడి మృతి చెందాడని అన్నారు. ఈ మేరకు స్థానికులు మాట్లాడుతూ తనకు ఉన్నటువంటి వ్యవసాయ భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం ఉంటే నేడు అతడు బతికి ఉండేవాడని ప్రభుత్వాలు మారిన మా భూ సమస్య పరిష్కరించడం లేదని నేడు రైతు మృతి చెందడానికి కారణం ప్రభుత్వమేనని పట్టాదార్ పాస్ పుస్తకాలు లేకనే తనకి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై మృతి చెందాడని పలువురు తెలిపారు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ కోసం జీవితాన్నే త్యాగం చేశాం

## మాజీ మండల అధ్యక్షులు ఆకుల జగ్గయ్య

**స్థానిక పోరులో పెట్టుబడిదారులు, స్థానికేతరులకు అవకాశం ఇస్తే సహించం**

**అధిష్టానం సమిష్టి నిర్ణయాలు తీసుకుని టికెట్లను కేటాయించాలి**

## మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యసం రమేష్,



తొవ్వ, నెల్లికుదురు, అక్టోబర్ 06

టిఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేసే జీవితాన్నే త్యాగం చేశామని స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులకు టికెట్ల కేటాయింపుల్లో అన్యాయం చేస్తే సహించేది లేదని మాజీ మండల అధ్యక్షులు, సీనియర్ నేత ఆకుల జగ్గయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉద్యమ నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కేసీఆర్ నాయకత్వంలో ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్నానన్నారు. తాను ఏనాడు పదవులకు ఆశపడి పార్టీలు మారలేదని, అధికారంలో ఉన్నప్పుడు పదవులు ఇస్తామని ఆశ చూపి అనేకమార్లు మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్ భంగాపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లు పార్టీ టికెట్ల కేటాయింపులో సమిష్టి నిర్ణయం తీసుకొని అభ్యర్థులను ప్రకటించాలని కోరారు. అనంతరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ మాట్లాడుతూ పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తలుగా పదవులు ఆశించకుండా పనిచేశామని, సీనియారిటీ, సిన్సియారిటీని స్థానికతను పరిగణలోకి తీసుకొని అభ్యర్థులను ప్రకటించాలన్నారు. జిల్లా నేతలు సమావేశం నిర్వహించి పార్టీ కోసం శ్రమించిన నేతలకు టికెట్లు కేటాయించాలని, నియంతృత్వ ధోరణితో కేటాయించినట్లయితే. అధిష్టానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వీరగాని మల్లేశం గౌడ్, తూళ్ళ వివేక్, బత్తిని అజయ్ గౌడ్, గొల్లపల్లి నరేష్ గౌడ్, ఆకుల మల్లేష్ యాదవ్, చారి, శ్రీరామ్ సత్యనారాయణ, ఆరే సుధాకర్, మండలి వెంకటాద్రి, ఆయా గ్రామాల ముఖ్య నేతలు తదితరులు ఉన్నారు

# కొడకండ్లలో మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



కొడకండ్లలో మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొవ్వ , అక్టోబర్ 09:

పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన మాజీ పాలకుర్తి దేవస్థానం చైర్మన్, మాజీ సర్పంచ్ ఉప్పల సోమయ్య ఇటీవల మృతి చెందగా, సోమవారం పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు . కుటుంబానికి ధైర్యం నింపుతూ, తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు



పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మారం శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందగా, సోమవారం ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పాలకుర్తి మండలంలోని ముత్తారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిన కుమార్ సతీమణి బోయిన లలిత ఇటీవల మృతి చెందగా, ఎమ్మెల్యే పరామర్శించారు



# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకలు..



తొవ్వ,కేసముద్రం ,అక్టోబర్ 06:

కేసముద్రం మున్సిపాలిటీ పరిధి జ్యోతిరావు పూలే సెంటర్లో సోమవారం కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మానుకోట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనసున్న ఎమ్మెల్యే మురళి నాయక్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడు దివ్య ఆశీస్సులు ఉండాలని గ్రామాల అభివృద్ధి గేయంగా పనిచేస్తున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే మురళి నాయక్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ ఎంపిటిసి బాలు నాయక్,మాజీ ఉపసర్పంచ్ వెంకన్న,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,పోలేపల్లి వెంకట్ రెడ్డి,కొండ సురేష్,నేరేటి కొమరయ్య,శంకర్,రాము,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్,మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రషీద్ ఖాన్,మాజీ ఉప్పసర్పంచ్ రఫీ,గుల్లేపెల్లి రాజేష్, రామచంద్రు,చెడుపెల్లి ఎలందేర్, బోడ విక్కిఆగే చిన్న వెంకన్న, నలగుర్తి ఉప్పలయ్య, కోమాకుల రమేష్, జలంపల్లి శ్రీనివాస్, బానోత్ నరేష్,ఆంగోత్ బాల,హనుమ, బానోత్ బాలు, తరాల సుధాకర్,మాజీ సర్పంచ్ దాసు,ఎండీ నవాజ్ అహ్మద్,సామల నరసయ్య,శ్రీను,అరుణ్,మహేష్, వేం అజిత్ రెడ్డి,సురేష్,ఎండీ సమీర్,హరి కృష్ణ,అభి, పాల ముకేష్,ఎండీ రఫీ, యుగేందర్,కనుకుల రాంబాబు,భాష,బాధ్య, రామ్ రెడ్డి,కొల్లూరు శ్రీనివాస్, జాటోత్ నవీన్, కోతి కొమరయ్య,కలిపాక వెంకన్న,కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.